

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# రైతులకు సాగునీరందించాలి

- పేషంట్లను ప్రైవేటు హాస్పిటల్స్ కి రెఫర్ చేసే విధానం స్వస్తి పలకాలి
- గృహ జ్యోతి పేదలందరికీ అందాలి
- కాల్వలో ఉన్న జమ్మును వెంటనే డీ సెల్టింగ్ ప్రక్రియ పూర్తిచేయాలి
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- వనపర్తిలో విద్యాశాఖ, విద్యుత్, నీటి పారుదల శాఖాలపై రివ్యూ
- హాజరైన కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త :** జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో కలిసి విద్యా, వైద్య, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**విద్యాశాఖ**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ విధులకు సమయానికి హాజరు కావాలని, ఉపాధ్యాయుల హాజరుపై జిల్లా విద్యాధికారి, లేదా మండల విద్యాధికారి తప్పనిరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు సకాలంలో పంపిణీ చేయాలని, వీటి విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద ఎంపికైన అన్ని పాఠశాలల్లో పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**విద్యుత్**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషన్‌పై విద్యుత్ అధికారులతో మంత్రి ఆరా తీశారు. 2017-18 లో శాంక్షన్స్ పూర్తి అయి నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడానికి గల కారణాలపై అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ (రైట్ ఆఫ్ ఏ) అభ్యంతరాల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పారు. మొత్తం జిల్లాలో 13 సబ్ స్టేషన్లు కొత్తవి మంజూరు కాగా 6 సబ్ స్టేషన్లకు పని నడుస్తోందని, 4 సబ్ స్టేషన్లకు పనులకు టెండర్లు పిలిచే దశలో ఉన్నాయని, ఇంకా రెండు సైట్స్ హ్యాండ్ ఓవర్ దశలో ఉన్నాయని, మరొకటి న్యాయస్థానంలో కేసులో ఉందన్నారు. గృహజ్యోతి కింద జిల్లాలో కేవలం 63 వేల మందికి మాత్రమే లబ్ధి జరిగిందని, మిగతా వారి పరిస్థితి ఏంటని మంత్రి ప్రశ్నించారు. దానికి అధికారి స్పందిస్తూ ప్రజాపాలనలో దరఖాస్తుల్లో సమస్యలు కారణంగా ఆలస్యం అవుతోందని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వైద్యాధికారి నిర్లక్ష్యాన్ని వీడాలి : మేఘారెడ్డి**

ఆస్పత్రులకు అత్యవసర సేవల కోసం వచ్చే బాధితులకు రిఫర్ చేసే సంస్కృతికి వైద్యాధికారులు స్వస్తి పలకాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. అత్యవసరంగా ఆస్పత్రులకు వచ్చే వారికి వేగంగా చికిత్స అందించాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల విషయంలో సిబ్బంది ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించడానికి వీల్లేదని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి, శిశు మరణాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అంతేకాకుండా వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో ఉన్న విలువైన చికిత్స పరికారాలను సక్రమంగా నిర్వహణ చేసుకోవాలని, నిరూపయోగంగా ఉన్న వాటిని ఉపయోగంలోకి తేవాలని చెప్పారు.

**నీటిపారుదల**

జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని మంత్రి చెప్పారు. కాలువల్లో జమ్ము ఉండడానికి వీల్లేదని, వెంటనే డీ సెల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఇక ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 70 మినీ లిఫ్టులలో మోటర్లు పని చేయడం లేదని దృష్టికి వచ్చిందని వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులతో శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సామావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, ఎంపిపి కిచ్చారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉన్నత అధికారులు

# శక్తిపీఠం మరింత అభివృద్ధి చెందాలి

- సీఎం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేస్తాం
- జోగులాంబ ఆలయాన్ని దర్శించుకున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

**ఇటిక్యాల, జూన్ 22 ప్రభాతవార్త :** ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర అమ్మవారి ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని మనజిల్లా వాసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి జోగులాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. చిన్నారెడ్డి స్పష్టం చేశారు. శనివారం అలంపూర్ పట్టణంలోని జోగులాంబ అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఈ సందర్భంగా ఆయన ఆలయ ఈఓ పురంధర్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని షా అలీ పైల్వాన్ దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు. అంతేకాక ఆలయ ప్రాంగణంలో స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే స్నేక్ సొసైటీ ఫౌండర్ కృష్ణసాగర్ అలంపూర్ ఆలయం నుండి హైదరాబాద్‌కు పాదయాత్ర ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ చాలాకాలం నుండి ఇక్కడికి వచ్చి జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శిచుకునే వారమని అవకాశం వస్తే ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆశ, కోరిక ఉండేదని అంతేకాక ఈ ఆలయానికి దేశం నుండి కాక ఇతర ప్రాంతాల నుండి ఎంతో మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారని కానీ ఇక్కడ పూర్తిస్థాయిలో కనీస సౌకర్యాలు లేకపోవడం చాలా బాధగా ఉందని అంతేకాక నాకు అమ్మవారి దయవల్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా అవకాశం లభించిందని పదవులన్ని ఉపయోగించి మనజిల్లా వాసి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని అలాగే ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కూడా జోగులాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధిని ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్నారని అందుకు అమ్మవారి ఆలయ పుణ్యక్షేత్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేలా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేయడమే అమ్మవారికి ఇచ్చే కానుక ఇదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భార్య చేతిలో భర్త హతం

**తెల్కపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :** భార్య చేతిలో భర్త మృత్యువాత పడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన బెల్లె శ్రీను (48) మద్యానికి బానిసగా మారి నిత్యం భార్యతో గొడవపడుతూ ఇబ్బందులకు గురి చేసేవాడని ఈనెల 21న శుక్రవారం రాత్రి మద్యం తాగి వచ్చి భార్యతో ఘర్షణ పడగా అతని భార్య బెల్లె రాములమ్మ ఘర్షణలో మృతుని తలపై రోకలిబండతో కొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావమై మరణించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు శివ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు.



బెల్లె శ్రీను (ఫైల్)

భార్య చేతిలో మృతి చెందిన బెల్లె శ్రీను

# రైతులందరూ సుభిక్షంగా ఉండాలి

**గద్వాల ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన మున్నూరు సంఘం నాయకులు**



బండలాగుడు పోటీలు ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త:** రాయిచూరు పట్టణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రాయిచూరు పట్టణ మున్నూరుకాపు ఆధ్వర్యంలో నిర్వహించిన ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, ఎంపీ హాజరయ్యారు. ఎమ్మెల్యే, రాయిచూరు మున్నూరు కాపు నాయకులు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఘనంగా స్వాగతం పలికారు. రైతులందరు సుభిక్షంగా ఉండాలన్నారు. ఏరువాక పౌర్ణమి పండుగ ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలు ఎమ్మెల్యే హాజరయ్యారు. గద్వాల ఎమ్మెల్యేకు మున్నూరు సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. రాయిచూరు మున్నూరు కాపు నాయకులు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎద్దులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. రాయిచూరు మున్నూరు కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కర్ణాటక రాష్ట్రంలో రైతు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందన్నారు. ఆధునిక కాలంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సంబరాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాయిచూరు మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణరెడ్డి, జి.వేణుగోపాల్, జడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్ మురళి, కెటి దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, ప్రభాకర్ గౌడ్, శ్రీరాములు, కేశవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుపై స్పందిస్తాం

- ప్రజలకు 24 గంటలు అందుబాటులో పోలీస్
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలుః గద్వాల ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

**గద్వాల ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త:** దొంగతనాల నిరోధానికి పూర్తి స్థాయిలో నిఘా పెట్టి దొంగ తనాలను అరికడుతామని జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ప్రజల భద్రతనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టుకుని వారికి భరోసా కలిగించే విధంగా పోలిసింగ్ ఉంటుందన్నారు. శాంతి భద్రతల విషయంలోను కఠినంగా ఉంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అన్నారు. మహిళలు రక్షణ కోసం మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని అలాగే దొంగతనాల నిరోధానికి మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడంతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకు ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు , ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చొరవ తీసుకుంటానని అన్నారు. చెడుపనులను ఎవరు ప్రోత్సాహించిన ఉపేక్షించేది లేదని ఎస్పీ అన్నారు. ఈ మీడియా సమావేశంలో డిఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

# రైతు రాజ్యంగా తెలంగాణను అభివృద్ధి చేస్తాం

- ఎంపి మల్లురవి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**బిజినేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :** వ్యవసాయాన్ని పండగ చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని ఎంపి మల్లురవి అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ఘన స్వాగతం పలికారు. వట్టెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపి మల్లురవి మాట్లాడుతూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ మాట ఇస్తే మడమ తిప్పరని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాం. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని వివరించారు. రైతు రుణమాఫీకి రూ. 31 వే కోట్లు అవసరం అవుతాయని ఆ మొత్తాన్ని సేకరించి, రుణమాఫీ చేసి రైతులకు రుణవిముక్తి కల్పిస్తామన్నారు. ఆరుగాలం శ్రమించే రైతన్నకు అండగా నిలుస్తామని రైతు రాజ్యంగా తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి అన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని రైతన్నకు అండగా నిలిచి రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే రాజేష్ అన్నారు. ముగ్గురం కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటామని చెప్పారు. అంతకు ముందు వట్టెం శివారి నుండి కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బిజినపల్లి మండల కేంద్రంతో పాటు వట్టెం పాలెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కూచుకుల్ల సుహాసన్‌రెడ్డి, వెంకటస్వామి, రాంచందర్, అమృత్‌రెడ్డి, భగవంతుగౌడ్, రాగి మధుసూదన్‌రెడ్డి, ఖలీల్ శ్రీనివాస్‌గౌడ్, బాలరాజ్, ఈశ్వర్ పాల్గొన్నారు.



ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

# ఆదివాసీ మహిళకు అండగా ఉంటాం

- రూ.2లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** మొలచింతపల్లి ఆదివాసీ మహిళాపై జరిగిన దాష్టికాన్ని హేయమైన ఆటవిక చర్య అని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ బాధిత మహిళను ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నలుగురు వ్యక్తులు బాధిత మహిళాపై పాశవికంగా దాడి చేసి అమానీవయంగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాశవిక ఘటన జరిగిన వెంటనే స్పందించామని, జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీస్ అధికారులకు ఫోన్ చేసి నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారని తెలిపారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రూ.2లక్షల ఆర్థికసాయం ప్రకటించారన్నారు. వారి ముగ్గురు ఆడ ప్లిలలను రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యను అందిస్తామని,కుటుంబపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని భరోసా కల్పించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బాధిత మహిళా ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**దాడిని ఖండిస్తున్నాం..**

- ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ

అభం శుభం ఎరుగని చెంచు మహిళాపై జరిపిన పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులు ఎంతటి వారైన ఊపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణలు పేర్కొన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చెంచు మహిళా ఈశ్వరమ్మను ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణలు పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకొని శిక్షపడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాధిత మహిళను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమె పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని, మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ

**ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**




మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :** హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీ కాంగ్రెస్ సభాపక్ష కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు ఆ వాగ్దానాన్ని నెరవేర్చే కోణంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 2లక్షల రుణమాఫీ సుమారు (13 వేల కోట్లు)కు మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు తెలంగాణ రైతుల పక్షాన అందరి ఎమ్మెల్యే తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# జడ్చర్ల సింధూర లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య

**మృతుడు అనంతపూర్ జిల్లావాసి..**



**జడ్చర్ల, జూన్ 22 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని సింధూర లాడ్జిలో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జడ్చర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన చాకలి సురేష్ 36 హైదరా బాద్‌లోని వ్యాలు ల్యాబ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగ రిత్యా భార్య మంజూష (28) కూతురు యషికతో కలిసి హైదరా బాద్‌లోని చందానగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు.ఈ క్రమంలో ఈనెల 20వ తేదీ ఉదయం 11 గం.ల సమయంలో తాను పని నిమిత్తం షాద్‌నగర్‌కు వెళ్తున్నానని భార్యకు చెప్పి ఇంట్లో నుండి వచ్చాడని, అదేరోజు రాత్రి 11 గం.లకు భార్య సురేష్‌కు ఫోన్ చేయగా పని నిమిత్తం ఇక్కడే ఉన్నానని రేపు ఉదయం వస్తానని చెప్పాడని మరుసటి రోజు ఉదయం భార్య మళ్లీ ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చిందని తెలిపారు. కాగా జడ్చర్ల పట్టణంలోని జాతీయ రహదారికి అనుకుని ఉన్న సింధూ బార్ అండ్ రెస్టారెంట్‌లో సురేష్ తన వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని దీంతో లాడ్జ్ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని జడ్చర్లలోని మార్చురీకి తరలించారు. నాకు జీవించుటకు ఇష్టం లేదని రాసిన లేఖ లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై మృతుడి భార్య మంజూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శివానంద్ తెలిపారు.

**ఆది నుంచి వివాదాస్పదమే..**

ప్రస్తుతం సింధూర బార్ అండ్ రెస్టారెంట్‌గా జడ్చర్ల పట్టణంలో నిర్వహిస్తున్న ఆ బిల్డింగ్ ఆది నుండి వివాదాస్పదంగానే మారింది. గతంలో యెఘ్నేష్ విరాట్ పేరిట రెస్టారెంట్ లాడ్జీలు నిర్వహించిన సమయంలో పలు వివాదాలకు చోటుచేసుకున్నాయి. గతంలో జడ్చర్ల సిఐగా విధులు నిర్వహించిన విఠల్‌రెడ్డి ఇదే బిల్డింగ్‌లో ఏసీబీ ట్రాప్ అవగా ఇదే బిల్డింగ్‌లో లాడ్జిలో వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డ ఘటనలు ఉన్నాయి. బార్‌లో గోవా మద్యం అమ్ముతూ పట్టుబడడంతో బార్‌ను సీజ్ చేశారు. కాగా గత నాలుగు రోజుల క్రితమే లాడ్జిలో అద్దెకు దిగిన స్థానిక యువకులను, లాడ్జి సిబ్బంది గొడవపడి స్థానికులను చితకబాదారు. ఇది అయిన ఒక్కరోజు వ్యవధిలోనే అనంతపురం వాసి సురేష్ క్రిమిసంహారక మందు తాగి ఇదే లాడ్జిలో ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం.

## అన్నదాత పండుగా ఏరువాక పౌర్ణమి

### గద్వాల జెడ్పి చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్



**గద్వాల ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త :** గద్వాల పట్టనంలోని సుంకులమ్మ, ఈదమ్మ దేవతలను జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏరువాక పౌర్ణమి అన్నదాత పండుగా అన్నారు. నాగరికత ఎంత ముందుకు సాగిన నాగలి లేనిదే పని లేదని, రైతు లేనిదేసూట గడవదని అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండగే ఏరువాక సౌర్ణమన్నారు. విస్తారమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూములు సిరిసంపదలతో రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెలజెల్లేందుకు సుంకులమ్మ, ఈదమ్మ దేవతలను ఆకాంక్షించినట్లు తెలిపారు. నడ్డిగడ్డ రైతులందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామి రెడ్డి, శెటి ఆత్మకూరు లక్ష్మణ్, కౌన్సిలర్లు టి. శ్రీనివాసులు, మహేష్, పులిపాటి వెంకటేష్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ, జనార్ధన్, భాస్కర్‌యాదవ్, తుమ్మల నర్సింహులు, నంబర్ నర్సింహులు, కొటేష్, సి. వై అనిల్, రంజిత్, మద్దిలేట్టి, శివ శంకర్, కుమారి నారాయణ, పెద్దపల్లి శివ, బిల్డర్ రామకృష్ణ, రాము యాదవ, సామి తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో కల్వర్టుకు మరమ్మత్తులు



మరమ్మతు పనులు చేయిస్తున్న చంటిబాబు

**గద్వాల ప్రతినిధిజూన్ 22 ప్రభాతవార్త:** ఉదారతను చాటుకున్న దివ్యాంగుల జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు చంటి బాబు శనివారం ఉదారతను చాటుకున్నారు. 18వ, వార్డులో పడిపోయిన కల్వర్టును సొంత ఖర్చులతో జిల్లా దివ్యాంగుల సేశా సంఘం అధ్యక్షుడు బాబు చంటి మరమ్మత్తులు చేయించాడు. ముందు, ముందు కూడా సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధం అని ఆయన అన్నారు. గద్వాల పురపాలక సంఘం పరిధిలోని 18వ, వార్డు పాత హౌసింగ్ బోర్డు పార్క్ ఆపోజిట్ సందులో సాయి ప్లేస్ స్కూల్ దగ్గర గత ఆరు నెలలుగా ఇక్కడ ఉన్న కల్వర్టు పడిపోవడం జరిగింది. ఇట్టి విషయం పై అక్కడున్న కాలనీవాసుల మున్సిపల్ అధికారులకు కంప్లైంట్ చేసినప్పటికి పట్టించుకోకపోవడంతో కాలనీవాసుల సహాయ సహకారాలతో దివ్యాంగుల జిల్లా సేవా సంఘం అద్యక్షుడు బాబు చంటి తన సొంత ఖర్చులతో ఈ కల్వర్టు పని చేయించడం జరిగింది. ఆ కాలనీవాసుల సంతోషం వ్యక్తికరించారు. 18, వార్డులో ఏవైనాసమస్యలు ఉంటే ముందు ముందు కాలనీవాసుల సహాయ సహకారాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు తీను ముందు ఉంటానని దివ్యాంగుల జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు చంటిబాబు తెలిపారు.

## రెండు లక్షల రుణమాఫీపై రైతుల హర్షం

◆ కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి



హర్ష వ్యక్తం చేస్తున్న రైతులు

**కొత్తకోట జూన్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏరువాక పూర్ణం రోజున ఆరుద్ర కార్తినాడు పొలం దున్నడానికి శుభ ప్రధమైన రోజు ఏకకాలంలో రైతు రుణాలను ఒకేదఫాలో మాఫీ చేయాలని నిర్ణయించడంపై సన్న చిన్నకారి రైతులకు ప్రాణం పోశాడని కొత్తకోటలో శనివారం కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రూ.2 లక్షల లోపు రుణాలన్నీ ఒకే విడతలో మాఫీ చేసేందుకు భరోస ఇచ్చి ఆగష్టు 15లోపు రైతు రుణమాఫీని ఏకకాలంలో చేస్తుండడంతో ఇచ్చిన హామీని ముందే నిలబెట్టుంకుంటు అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ పథకాన్ని వర్తింప చేస్తామని ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం కోసం 31 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ ప్రకటించడంచాలా సంతోషకరమైన విషయం గత ప్రభుత్వం పదేండ్లలో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎనిమిది నెలల్లోనే రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని చెప్పారు. విడతల వరి ప్రక్రియకు స్వస్తి పలికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడంతో రైతు సంక్షేమ రాజ్యం అని రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతి, రైతు సంక్షేమంతో పాటుగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృషి చేయడం స్వయంగా రైతుబిడ్డ కాబట్టి రైతుల కష్టసుఖాలు బాగా తెలుసు అందుకే రేవంత్ రెడ్డి రైతాంగానికి చేస్తున్న మంచి కార్యక్రమాలకు రైతులందరూ అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో కొట్టంల దామోదర్‌రెడ్డి, పికొండారెడ్డి, వేముల గోపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, బాలరాజుయాదవ్, బజార్ అన్న, బుచ్చన్న, చిన్నయ్య, రాములు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉద్యోగమేళా

**గద్వాల్ ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఐటిఐ గద్వాల్, అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, జోగులాంబ గద్వాల్ జిల్లా నందు ఐటీసి లిమిటెడ్, మనోహరాబాద్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25న జాబ్ మేళా నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ ఒకేషనల్ కోర్సులు పాసైన 18 నుండి 28 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకుని ఈ నెల 25 నాడు ఉదయం 10 గంటలకు గవర్నమెంట్ ఐటిఐ గద్వాల్ నందు హాజరు కాగలరని జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. జాబ్‌వేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కొరకు 9110523925, 8341441763 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## శ్రీవట్టెంవెంకటేశ్వర స్వామి దేవస్థాన సన్నిధిలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవినికి ఘనంగా సన్మానం



**గద్వాల ప్రతినిధి జూన్ 22 ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలో వట్టెం గుట్ట మీద వెలసిన శ్రీవట్టెం వెంకటేశ్వర దేవస్థాన సన్నిధిలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రదిని, ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డిని, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డిని గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్ వారికి శాలువా కప్పి స్వామి వారి చిత్రపటాన్ని బహు కరించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తదితనంతరం వట్టెం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో వారిక ఘనస్వాగతం పలికి వారితో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం వారికీ ఆలయ సిబ్బంది స్వామి వారి శేష వస్త్రంతోఘనంగా సత్కరించిఆలయ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులుయాదవ్, క్రాంతి వడ్డేకృష్ణ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ మిల్లర్స్‌కు పనులు కల్పించాలి




మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**అడ్డాకుల, జూన్ 22 ప్రభాతవార్త:** జిల్లా భవన నిర్మాణ మిల్లర్స్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనివారం బుచ్చిబాబు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్ధగాలన్నలు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో భాగమైన మిల్లర్స్ కార్మికులకు పనులు దొరకడం లేదని, రెడ్మిడ్ కాంక్రీట్ యంత్రాలు వచ్చిన తర్వాత చిన్న మిల్లర్స్‌కు చెత్తు, కాంక్రీట్ పనులు దొరకడం లేదని, మరోవైపు సిమెంటు, స్టీలు, ఇటుక, పెయింట్, రాయి తదితర నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరగడం వల్ల నిర్మాణాలు ఆగిపోవడం వల్ల చిన్న మిల్లర్స్ పనులు కోల్పోయి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిల్లర్లకు పనులు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వ నిర్మాణ పనులన్నింటిలోనూ చెత్తు మిల్లర్లకు పనులు ఇచ్చి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దాంతో పాటు మిల్లర్ కార్మికులందరికి లేబర్‌కార్డులు, భీమా చేయించాలని, జిల్లా లేబర్ అధికారులను డిమాండ్ చేశారు. అనేక మంది కార్మికులు చెత్తులు వేసే సందర్భంగా కాళ్లు, చేతులు విరగడం, కింద పడడం, ప్రమాదాలు జరగడం సహజంగా మారిందని లేబర్ ఇన్సూరెన్స్ చేయించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం నూతన కమిటి ఏర్పడింది. బిల్డింగ్ మిల్లర్స్ వర్కర్స్ యూనియన్‌గా పేరు నామకరణం చేశారు. అధ్యక్షులుగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బుచ్చిబాబు, ఉపాధ్యక్షులుగా ఎ.రాజు, ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా శ్రీను, సోమన్న, కోశాధికారిగా పాతూరు శేఖర్, కార్యవర్గ సభ్యులుగాచెన్నయ్య, రామాంజనేయులు, కృష్ణయ్య, మణికొండ వెంకటయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలి

### జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు



మున్సిపల్ చైర్మన్‌కు వినతి ఇస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

**వనపర్తి ప్రతినిధి జూన్22 ప్రభాతవార్త:** వనపర్తి పాత మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపలన చైర్మన్ పుట్టపాకల మహేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించిన త్వరగా మున్సిపల్ లో కౌన్సిల్లో తీర్మానం చేస్తాను చెప్పడం జరిగింది. మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, సింగుటం నాయుడు మాట్లాడుతూ గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడిఆర్ నగర్ లోని ఏనుగులబొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తి చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడవేసినారు. అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలలో నియంతల వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి మొన్న జరిగిన ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా నాయకులు గొంది నాగార్జున. మండ్ల రాఘవేంద్ర, ఎద్దుల రవి నాయుడు, ఎర్ర రవినాయుడు, టి.శేఖర్‌నాయుడు, విజయ్, వెంకటేష్ నాయుడు, శివకుమార్, బలరాం, టి.కళ్యాణ్, టి.గణేష్, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లిలో ఎద్దుల ఊరేగింపు



**ఆత్మకూర్ జూన్ 22 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శనివారం రోజు ఏరువాక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని రేచింతల సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎద్దులను ఊరేగించారు రైతులు వ్యవసాయ పండుగగా భావించే ఏరువాక పౌర్ణమి సందర్భంగా వ్యవసాయ పనుల నిమిత్తం ఎద్దులను గోవులను ప్రత్యేకంగా అలంకరించి రంగులు అద్ది గ్రామ శివారులోని పురవీధులకుంట భారీగా ఎద్దుల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పవిత్ర పండుగగా భావించే ఏరువాక పౌర్ణమి వేడుకలను ప్రభుత్వం కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని గ్రామాల రైతులకు సింగిల్ బిందువుల ద్వారా ప్రత్యేక రుణ సౌకర్యం కల్పించి ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ కోటేష్ సర్పంచ్ యుగేంధర్‌రెడ్డి పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**పెద్దమందడి జూన్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకటోనిపల్లి గ్రామంలో శుక్రవారం దండు భీమయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు భీమయ్య ఆర్థిక పరిస్థితి గురించి ఎమ్మెల్యే మేఘారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందిచిన వారు మృతుని అంత్యక్రియలకు కోసం రూ.5వేలు పంపించారు. గ్రామ నాయకులు డీలర్ శ్రీనివాసులు, ఎం.లక్ష్మి నారాయణ, పాలమూరు కొండయ్య, ఎం.రాములు, ఎం.నాయుడు కురుమన్న, దండు భీమయ్య, దండు వెంకటేష్, బాజ జానకి రాముడు తదితరులు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే పంపిన ఆర్థిక సాయాన్ని అందజేసి. అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక



**మాగనూరు, జూన్ 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్ పాఠశాల ఎంపికలలో భాగంగా ఈనెల 21న మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన మక్తల్ నియోజకవర్గ స్థాయి 4వ తరగతిలో ప్రవేశం కొరకు, క్రీడా పాఠశాల ఎంపికలో మాగనూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు యశ్వంత్‌గౌడ్, తిరుమలేష్ పాల్గొని 9 క్రీడ అంశాలలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, యవ్వంత్‌గౌడ్ ద్వితీయస్థానం, తిరుమలేష్ తృతీయ స్థానం పొంది, జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు, ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయిని కోచ్ బి. దీప శనివారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 29న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని దీప తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 9 క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ ఇస్తానని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు యశ్వంత్‌గౌడ్, తిరుమలేష్‌లను అందుకు కృషి చేసిన బి. దీపను పాఠశాల హెచ్‌ఎం స్వప్న, ఎంఈఓ వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, జూన్ 22 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన పాండు ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ పరామర్శించి మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ధ్యాప వెంకట్‌సాగర్, హమీద్, రామస్వామి, మెరుగు విష్ణు సార్, కిష్టాలు, తిరుపతిరెడ్డి, శ్రీను, రవి, రాజు, ఆనంద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుంది

● మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ ● ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



ఆత్మకూరులో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూర్ జూన్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ విజ్ఞప్తి చేశారు గత ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున ఇచ్చిన మాటకు కట్టుపడి రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఒకే విడుదల మాఫీ చేసేందుకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం పొందటాన్ని హర్షిస్తూ శనివారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క మొత్తం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంతా కూడామాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు నియంతల వ్యవహరించి అగ్రవర్ణాలు, ధనవంతులకు మాత్రమే రైతుబంధు పేరిట దోచిపెట్టాడని కాంగ్రెస్ పార్టీ మాత్రం నిజమైన రైతుల పక్షపాతిగా పనిచేస్తూ 2 లక్షల రూపాయల రుణమాఫీని ఏకకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం పట్లరాష్ట్ర వ్యాప్తంగా ప్రజలుహర్షిస్తున్నారని ఆయన అన్నారు వ్యవసాయం దండక కాదు వ్యవసాయం అండగాను చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించిన మాటకు కట్టుబడి రాబోయే కాలంలో రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గత సాధారణ ఎన్నికల్లో పనిచేసిన మాదిరిగానే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళి అర్పించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్, రహమతుల్లా, దామోదర్ చిన్న తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ ఆసుపత్రి ఎదుట కార్మికుల ధర్నా



**ఆత్మకూర్ జూన్22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు శనివారం రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు ధర్నాను ఉద్దేశించి మెడికల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ పి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రులలో పని చేస్తున్నటువంటి కార్మికులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించకుండా వెంకటయ్య సర్వీస్ సెస్ ఏజెన్సీ కార్మికులకు నిలువునా దోచుకుంటున్నాడని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు గత ఆరు నెలల నుండి కార్మికులకు వేతనాలు చెల్లించాలంటూ ఫిబ్రవరి మాసంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించగా వైద్య విధాన పరిషత్ సెక్రటరీ ప్రధానంగా చొరవ తీసుకొని ఏజెన్సీ ద్వారా కేవలం నాలుగు నెలల వేతనాలు మాత్రమే చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు. గడచిన ఏడు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం చేత దుర్భర పరిస్థితిలు ఎదుర్కొంటున్నారని కార్మికులకు వేతనాలు చెల్లించాలంటూ వెంకటయ్య సర్వీసెస్ ఏజెన్సీకి పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఏ మాత్రం స్పందన రాకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రతి నెల ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా కాంట్రాక్టు కార్మికులకు తప్పనిసరిగా వేతనాలు చెల్లించాలంటూ ప్రభుత్వం నిబంధనలు ఉన్నప్పటికి ఏజెన్సీ వారు మాత్రం కార్మికులకు ఎలాంటి వేతనాలు చెల్లించకుండా రోజుల తరబడి నెలల తరబడి వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్నటువంటి కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో మెరుపు సమ్మెకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు అనంతరం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రి అధికారి వంశీకి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో కార్మికులు సయ్యద్ బాల్‌రాజ్ పోయినుద్దీన్ పర్వతమ్మ , చిన్నమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఏరవాక సంబరాలు



ఎద్దులను అలంకరించి ఊరేగిస్తున్న రైతులు

**చిన్నచింతకుంట, జూన్ 22 ప్రభాతవార్త:** ఏరువాక పౌర్ణమి పండగను శనివారం మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని రైతన్నలు ఉదయాన్నే వ్యవసాయ పనులకు ఉపయోగపడే ఎద్దులను రంగులతో అందంగా అలంకరించి పశువుల చావటిని శుభ్రపరిచి పూజలు నిర్వహించారు. తమ ఇష్టదైవాలకు తీపి వంటలతో నైవేద్యం సమర్పించి సకాలంలో వర్షాలు కురిసి వాగులు, వంకలు పొంగి, పంటలు సమృద్ధిగా పండాలని భవంతున్ని వేడుకున్నారు. సాయంత్రం గ్రామాలలో ఏరువాక తాడును తెంపేందుకు రైతన్నలు తమ ఎడ్లతో పోటీపడ్డారు. గ్రామాలలో ఏరువాక పండగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఎడ్లను అందంగా అలంకరించి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి బ్యాండ్ మేళాలతో పురవీధుల గుండా ప్రదర్శన కొనసాగింది. గ్రామ దేవతలను రైతన్నలు నైవేద్యంసమర్పించి సల్లంగా చూడాలని, సమృద్ధిగా పంటలు పండాలని వేడుకున్నట్లు తెలిపారు.

## యువతి అదృశ్యం : కేసు నమోదు

**తెల్కపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :** యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కృష్ణవేణి (21) ఈనెల 18న తెల్లవారుజామున ఇంట్లో ఎవరికి తెలియకుండా వెళ్లిపోయిందని తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో యువతి తల్లి పానుగంటి రాములమ్మ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు.

## షేక్‌పల్లెలో అమ్మవారికి బోనం



**ఇటిక్యాల, జూన్22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షేక్‌పల్లె గ్రామంలో శనివారం ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని సుంకులమ్మ అమ్మవారికి ఘనంగా మహిళలు బోనం సమర్పించారు. గ్రామ మహిళలు మట్టికుండ బోనానిన్న తలపై పెట్టుకొని గ్రామంలో అమ్మవారి చుట్టు ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గ్రామంలోని పెద్దలు, పిల్లలు, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పాడిపంటలను చల్లగా చూడాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్నారు. అలాగే మండల పరిధిలోని పలు గ్రామాలలోని ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని సుంకులమ్మ ఆలయాలలోభక్తులుప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## శనైశ్చరస్వామికి తిల, తైలాభిషేకాలు



**బిజినేపల్లి, జూన్22 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో జేష్టమాసం, ఏరువాక పౌర్ణమి శనివారం శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ ఈ జేష్టమాసంలో పౌర్ణమిని రైతులు ఏరువాక పౌర్ణమిగా జరుపుకుంటారని కొడవలి, నాగలి ఇతర పనిముట్లను ఆరాధిస్తూ దైవత ఆరాధన చేస్తారని అన్నారు. ఏడాది దండిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతన్నలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. శనేశ్వర స్వామికి, పరమ శివునికి అమ్మవారిని పౌర్ణమిరోజు పూజించడం విశేషపుణ్య ఫలితం అన్నారు. భక్తుల శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వరస్వామిని నువ్వులనూనె, జిల్లెడు పూలు, జమ్మి, జిల్లేడుఆకులతో స్వామివారిని పూజించారని అన్నారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి. గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, విశ్వారాధ్య, జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం

**అమరచింత జూన్ 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు, లక్ష్మీకాంత రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ పై రాష్ట్ర మంత్రి వర్గ సామావేశంలో ఆమోదించడానికి హర్షిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమరచింతలో బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆసత్య ప్రచారాలను మానుకోవాలని వారు హితువు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగష్టు 15లోగా రైతులకు ఇచ్చిన ప్రకారం మాట నిలుపుకొని చరిత్రలో నిలిచారని అలాగే రైతులకు రైతు భరోసా, రైతు భీమా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు అండదండలు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, పోసిరి విష్ణు, కాంగ్రెస్ పార్టీ సెల్ మండల అధ్యక్షులు, హనుమంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, ప్రకారం, కాంగ్రెస్‌పార్టీ మైనార్టీరెడ్డి సెల్ అధ్యక్షులు, తౌఫిక్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీధర్, రవి కాంత్, కమాలాకర్‌గౌడ్, దుబాయ్ మైనుద్దీన్, బుచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, కడియాల యాదగిరి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

## 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**మక్తల్, జూన్22 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ఎరుకలి పెద్ద హనుమంతు పొలం వద్ద 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం నిల్వలపై శనివారం దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. మక్తల్ పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన లబ్దిదారుల నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయించేందుకుగాను ఎరుకలి పెద్ద హనుమంతు పొలం వద్ద నిల్వ ఉంచినట్లు గుర్తించామని ఆయన తెలిపారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

## తాళం వేసిన రెండు ఇండ్లలో చోరీ

**తులంన్నర బంగారం, 12 తులాల వెండి, ల్యాప్‌టాప్, 20 వేల నగదు అపహరణ**

**జడ్చర్ల, జూన్ 22 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని సాయినగర్ కాలనీలో తాళం వేసిన రోడ్డు ఇండ్ల తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డ ఘటన శనివారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మున్సిపాలిటీలోనిమూడవ వార్డులోగల సాయినగర్‌కాలనీలోనివాసం ఉంటున్న శ్రీశైలం కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం శ్రీశైలం తీర్థయా త్రకు వెళ్లాడు. శనివారం సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న 12తులాల వెండి, ఒక ల్యాప్‌టాప్, గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించాడు. అదే కాలనీలో మరో ఇంట్లో తులం బంగారం, 20 వేల నగదు గుర్తు తెలియని దుండగులు అపహరిం చారు. ఈ ఘటనపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జడ్చర్ల పట్టణంలోతాళంవేసివేరేఊరికివెళ్లాలంటేనేపట్టణ ప్రజలు భయపడుతున్నారు.

## ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి

**భూత్పూర్, జూన్ 22, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం అన్నాసాగర్‌కు సమీపంలో జాతీయ రహదారి-44 పోల్కం పల్లి స్టేజి మోటార్‌బైక్‌పై వెళ్తూ రోడ్డుపై ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన సంఘటన భూత్పూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన రంగం చెన్నయ్య(42) హిటాచి డ్రైవర్ ఈ నెల 17న ఉదయం పదిగంటలకు మోటార్‌బైక్‌పై వెళ్తూ పోల్కంపల్లి స్టేజి వద్ద బ్రిడ్జి వద్ద మోటార్‌బైక్ అదుపు తప్పి తలకు బలమైన గాయాలతో పడిపోగా అతిడిని జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య రంగం తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## వెంకన్న ఆలయాల్లో హైకోర్టు జడ్జిల పూజలు

**బిజినేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :** వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి, బిజినపల్లి ఆనందగిరి వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం హైకోర్టు జడ్జిలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హైకోర్టు జడ్జిలు ప్రియదర్శిని, మాధవిదేవి దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గోపూజ అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల అర్చకులు వేద మంత్రోచ్చరణల మధ్య జడ్జిలను ఆశీర్వదించి సన్మానించారు. ఆయా ఆలయ కమిటీలు ప్రత్యేకంగా హైకోర్టు జడ్జిలను సన్మానించారు. వట్టెం వెంకటేశ్వరస్వామి ఆనంద్‌గిరి వెంకటేశ్వరస్వామి ఆలయాల విశిష్టతను తెలుసుకుని కొండలపై వెలసిన ఈ ఆలయాలు ప్రకృతి రమణీయంగా ఉన్నాయని చెప్పారు. వీరి వెంట జిల్లా జడ్జి రాజేష్‌బాబు, సీనియర్ సివిల్ జడ్జి సబితా జడ్జిలు శ్రీనిధి, మౌనిక బార్ అసోసియేషన్‌అధ్యక్షులు రాధాకృష్ణ, సివకనకయ్యగౌడ్, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో బిసిలకు అవకాశం ఇవ్వాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలకు పెద్దపీట వేసి, ఎక్కువ మంది బిసి బిడ్డలను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 10 శాతం లేని అగ్రకుల ఆధాపత్యాలకు రెడ్డి, కమ్మ బ్రాహ్మణ కులాలకు మంత్రి పదవులు ఇచ్చి రాష్ట్రంలోనే అత్యధిక 50 శాతం కలిగిన బిసి కులాల్లో ముదిరాజ్, మున్నూరు కాపు, రజక ఇలాంటి వెనుకబడిన కులాలకు మంత్రి పదవుల్లో అవకాశం లేకుండా ఆధాపత్యాలకు అగ్ర తాంబూలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో అయినా ఇలాంటి వెనుకబడిన కులాలకు ప్రాతి నిధ్యం ఇస్తూ క్యాబినెట్‌లో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అదే విధంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన మున్నూరు కాపు వర్గానికి చెందిన తీర్మార్ మల్లన్న, షాద్‌నగర్ ఎమ్మెల్యే రజక కులానికి చెందిన వీర్లపల్లి శంకర్ తదితర బిసిలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆయన కోరారు. మంత్రివర్గంలో భర్తీ చేయాల్సిన 6 స్థానాల్లో బిసిలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి మంత్రులుగా ఎక్కువ మందికి అవకాశం ఇవ్వాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

## సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**భూత్పూర్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులకు ఏకకాలంలో రు. 2లక్షల రుణమాఫీని మంత్రి వర్గ కేబినేట్‌లో ఆమోదింపజేయడాన్ని హర్షిస్తూ శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)ల చిత్రపటాల కు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షు డు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డితో పాటు నాయకులు గోవర్ధన్‌రెడ్డి, లిక్కి విజయ్‌గౌడ్, హరియా నాయక్, బోరింగ్ నర్సింహులు, కొండన్న, బజార్ పరుశురాం, తమన్నగౌడ్, తారు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసీ జిల్లా నూతన అధ్యక్షుడు యేశమోని

**భూత్పూర్, జూన్ 22, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్(ఏఐటీయూసీ) జిల్లా నూతన అధ్యక్షుడిగా భూత్పూర్ పట్టణానికి చెందిన యేశమోని శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏయూటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కౌన్సిల్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో యేశమోని శ్రీనివాసుల్ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కౌన్సిల్ ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి చంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కౌన్సిల్ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం 1920 నుంచి అహర్నిషలు పోరాటాలు సాగిస్తోందని రాష్ట్ర నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జీటీఎస్ ఆంజనేయులు, సహాయ కార్యదర్శి ఎర్రనర్సింహులు, కోశాధికారిగా నర్సింహులు, ఉపాధ్యక్షులుగా రాజేష్‌తో పాటు నాయకులు ఆంజనేయులు, నర్సింహ్మా, తిరుపతయ్య, కృష్ణయ్య, సోమ్లనాయక్, లక్ష్మణ్‌నాయక్, బాల్‌రాజ్, ఆనంద్, శ్రీనివాసులు, పెద్ద నర్సింహ్మా, చిన్న నర్సింహ్మా, మహిళా శ్రామికురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెల్లటూరులో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

**చిన్నంబావి, జూన్ 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారాలతో అభివృద్ధిలో భాగంగా చిన్నంబావి మండల పరిధిలోని పలు గ్రామాలకు విద్యుత్ సమస్య తలెత్తడంతో వెల్టూరు గ్రామంలో 11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి 1 కోటి 80 లక్షల రూపాయలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్‌కుమార్ భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో చిన్నంబావి మండలంలో అభివృద్ధి శూన్యం అని, గతంలో ఇదే సబ్‌స్టేషన్ నిర్మాణానికి ల్యాండ్ కేటాయింపు జరగక ముందే ఎన్నికల ముందు భూమిపూజ నిర్వహించడం జరిగిందని, నాటి నుంచి నేటికి ఒకఅడుగు సైతం ముందుకు సాగలేదని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి కేటాయించడం జరిగిందన్నారు. మంత్రి సహ కారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వెల్టూరులో విద్యుత్ సమస్య లేకుండా చేస్తామనిఈ సందర్భంగా కొత్త కళ్యాణ్‌కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటిసి కృష్ణప్రసాద్, చిదంబ రంరెడ్డి, చిన్నంబావి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్, బీచుపల్లియాదవ్, బాలుయాదవ్, మండల నాయకులు తేజారెడ్డి, రంజిత్, తాజా, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ స్ఫూర్తిని పొందాలి

● రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ● కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన మంత్రి, ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ చూస్తూ ఆశయ సాధన కొరకు స్ఫూర్తి పొందాలని ప్రజలను సూచించారు. సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించడానికి విద్య ఒక్కటే మార్గమని చెప్పారు. పేదవారు సైతం ప్రైవేట్ స్కూల్ లో పిల్లలను చదివించి లక్షల రూపాయలు దారసోస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రైవేట పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్య ఉండదని, అదే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు సైతం సమకూర్చినందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివించి గొప్ప చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు ఎం కావాలో అవసరాలు అంటాయి అనేది అంబేద్కర్ ఆ రోజుల్లోనే తెలుసుకొని దానికి అనుగుణంగా రాజ్యాంగం రాశారని కొనియాడారు. సుగురు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామానికి అవసరమైన మౌళిక వసతులు, నల్లవాగు చెరువు కట్ట పనులు, ఇతర సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు జాతీయ రహదారి 44 నుండి వెంకటాపూర్ వెళ్ళే రహదారి వయా బునియాదిపూర్ హైలెవల్ వంతేనను మంత్రి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గంగ్వార్ ఇతర ప్రజాప్రనిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. రూ. 2.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ వంతెన జాతీయ రహదారి నుండి 3/8 నుండి 3/10 మధ్యలో నిర్మించారు. జాతీయరహదారి నుండి సుగురు, వెంకటాపూరు గ్రామాలకు వెళ్లేందుకు సౌకర్యం కలిగింది. ఫ్లడ్ డ్యామేజ్ పథకం కింద వంతెనను రోడ్లు భవనాలు శాఖ నిర్మాణం చేసింది. అంతకముందు పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను అందజేశారు. పెబ్బేరు ఎంపిపి శైలజ, జడ్పీటీసీ పద్మా వెంకటేష్, ఎంపిపి భర్త కురుమూర్తి, సుగురు సర్పంచి వెంకటస్వామి, కొత్త సుగురు గ్రామ సర్పంచ్ వెంకటేష్, ఇతర ప్రజాప్రతినిధులు. ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన నడుస్తోంది

●ఆడబిడ్డపై ఇలాంటి దారుణ ఘటన చోటు చేసుకోవడం బాధకరం ●మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, సబితాఇంద్రారెడ్డి పరామర్శ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్22 ప్రభాతవార్త:** గత పదేళ్లలో రాష్ట్రంలో ప్రజలకు సుభిక్ష పాలన అందిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా పాలన కాదు... రాక్షస పాలన అందుతుందని మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, సబితాఇంద్రారెడ్డిలు దుయ్యబట్టారు. మొలచింతలపల్లిలో ఆదివాసీ మహిళాపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో ఆదివాసీ మహిళను మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ మహిళా డాక్టర్ పర్యవేక్షణలో మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సూచించారు. ఆడబిడ్డపై ఇలాంటి దారుణ ఘటన చోటు చేసుకోవడం చాలా బాధకరమన్నారు. కళ్ల తెరుచుకొని పనిచేయాల్సిన ప్రభుత్వం కళ్ల మూసుకొని పనిచేస్తుందని ఈ ఘటనతో తేటతెల్లమైందన్నారు. చెంచు మహిళపై జరిగిన దాడి చూస్తే అసలు మాటల్లో చెప్పలేనిదని, ప్రజలకు చూపలేని రీతిలో అతి నీచంగా క్రూర మృగాలుగా దాడి చేయడం చాలా బాధకరమన్నారు. గత కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న అసాంఘిక సంఘటనలు, చిన్నారులపై అత్యాచారాలు చోటు చేసుకుంటున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని, తూతూ మంత్రంగా స్పందించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధకరమన్నారు. రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. బాధిత మహిళా కుటుంబానికివెంటనే రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ వారి ముగ్గురు పిల్లల చదువుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా ఘోరంగా ఉన్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దాడిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డిజిపి గారితో మాట్లాడి బాధ్యులపై చర్యలు తీసుకునేంత వరకు పార్టీ తరుపున పోరుడుతామన్నారు. మహిళా డాక్టర్ పర్యవేక్షణలో ఈశ్వరమ్మకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రూ. 1.50లక్షల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి పార్టీ పరంగా ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ మంత్రులు

## జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

-నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, వంశీకృష్ణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమిష్టితో కృషి చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, వంశీకృష్ణలు సూచించారు. శనివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, వంశీకృష్ణలు ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూతన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం కలెక్టర్‌చాంబర్‌లోని జిల్లాలోని వివిధ సమస్యలపై కలెక్టర్‌తో నీటి పారుదల, వైద్య ఆరోగ్య, విద్య, పౌర సరఫరాలు, విద్యుత్ శాఖల అధికారులతో వారు సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కావాల్సిన వసతుల ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బడ్జెట్, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించి ఏర్పాటు చేస్తామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 340 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరితగతిన ఖాళీల నియామకాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో కల్వకుర్తి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా ప్రజలకు తాగునీరు, ప్రతి ఎకరానికి సాగునీటిని ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ల క్ష్యమని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేలా ప్రధానంగా జిల్లాలో ప్రాజెక్టు అంశంపై పూర్తి స్థాయి నివేదికలను తయారు చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. మహలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఎంత మంది తెల్లరేషన్ కార్డు దారులు ఉన్నారని, ఎన్ని కుటుంబాలకు ప్రభుత్వం సబ్సిడీతో సిలిండర్ అందుతుందని డీఎస్‌ఓను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎన్ని కుటుంబాలకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సిలిండర్లు అందించాల్సి ఉందని, అందుకు పూర్తి నివేదికలు రూపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అభివృద్ధి నివేదికలపై అధికారులతో త్వరలో పూర్తి స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, అందుకు అనుగుణంగా శాఖల వారిగా సమగ్ర స్థాయిలో నివేదికలను రూపొందించి జిల్లా స్థాయిలో నిర్వహించే సమీక్షకు హజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

### ఐఐటీ వారణాసిలో సీటు సంపాదించిన గిరిజన విద్యార్థి

**వెల్దండ, జూన్ 22 ప్రభాతవార్త:** వెలువడిన ఐఐటీ ఫలితాల్లో మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని కళ్యాణవాగుతాండకు చెందిన రాత్లావత్ ఫణీందర్ జేఈఈ అడ్వాన్స్‌లో 673వ ర్యాంక్ సాధించి ఐఐటీ వారణాసిలో సీటు సంపాదించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఫణీందర్‌ను అభినందించారు.

### ఎరువాక పౌర్ణమి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని 32వ వార్డ్ ఏరువాక పున్నమి పండుగ పురస్కరించుకొని తోరణం లాగే కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే ముందుగా బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి తోరణం లాగారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేకమైన పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజల లబ్ధి పొందే విధంగా కృషి చేశారని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వార్గల ప్రజల లబ్ధి పొందే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా అన్ని కులాలలను గౌరవిస్తూ వారికి పూర్వ వైభోగం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జి వేణుగోపాల, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, లక్ష్మన్న, సీతారాములు, దౌలన్న, నర్సింహులు, గంట రమేష్, వీరేష్, ఉరుకుందు, రవి, పరుశరాముడు, రాజుమౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో జ్యేష్ఠాభిషేక మహోత్సవము

**బిజినపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ మద్మలర్మేల్ మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జ్యేష్ఠాభిషేక మహోత్సవం శ్రీ పాంచరాత్ర దివ్యాగమోక్త ప్రకారంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఈ అభిషేకము వలన తీర్థము స్వీకరించుట వలన ఆది వ్యాధులు తొలి మనుషులు సుఖ సంతోషలతో వర్ధిల్లగలరని సువృష్టి సుభిక్షముచే లోకమున సర్వప్రాణుల సంరక్షణ జరుగునని, మంచి పంటలు పండునని, ఫలశృతి జరుగుతుందని తెలిపారు. భక్తులందరు శ్రీస్వామివారి జ్యేష్ఠాభిషేకమున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాలను జడ్చర్ల ముటుపూరు నాగేశ్వర్, మణెమ్మ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందడి ప్రతాప్‌రెడ్డి దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు, దేవేందర్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### పియులో ఐటి ఉద్యోగుల అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్‌లోని పాలమూరు విశ్వ విద్యాలయంలో ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థులకు మహబూబ్‌నగర్ ఐటి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. కృష్ణయ్య మాట్లాడుతూ తాను కూడా ఎంతో సాధన చేసే ఉద్యోగం సాధించానని చెప్పారు. ప్రస్తుతం ఐటి రంగానికి మంచి భవిష్యత్తు ఉందని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాగసుధ, అర్జున్‌కుమార్, మహ్మద్ ఖాన్, అరుంధతిరెడ్డి, నిశాంత్, చంద్రశేఖర్, మధుసూదన్‌రెడ్డి, రిజిస్ట్రార్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులు రిజిస్ట్రార్‌ను సన్మానించారు.

### ఎంపి మల్లురవికి ఘన స్వాగతం

**జడ్చర్ల, జూన్ 22 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవికి జడ్చర్లలో నాయకులు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి నాగర్‌కర్నూల్ వెళ్తున్న ఆయనకు జడ్చర్ల కొత్త బస్టాండ్ ఫై ఓవర్ వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకుని పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. నాగర్‌కర్నూల్ ఎంపిగా భారీ మెజార్టీతో గెలుపొందిన అనంతరం మొదటిసారిగా నియోజకవర్గంలో అడుగు పెట్టిన మల్లురవిని గజమాలతో నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో సంగీతనాటక అకాడమిమాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### విద్యుత్ ప్రమాదంలో గాయపడిన కళాకారుడు భాస్కర్‌కు పరామర్శ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** పెద్దకొత్తపల్లి మండలం మహాసముద్రం గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేస్తూ విద్యుత్ ప్రమాదంలో తెల్కపల్లి మండలం లక్నారం గ్రామానికి చెందిన కళాకారుడు భాస్కర్ తీవ్రంగా గాయపడ్డాడు. విద్యుత్ ప్రమాదంలో గాయపడిన భాస్కర్ నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. కళాకారుడు భాస్కర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి భాస్కర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా సేకరించిన దరఖాస్తులలో సవరణలు చేయాలనుకున్న దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. విజయేంది రబోయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ఎంపిడిఓ కార్యాల యాల్లో, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, గ్యాస్ సిలిండర్ వివరాలు రసీదు, విద్యుత్ బిల్లు సమర్పించి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ప్రజాపాలన దరఖాస్తులలో సవరణ చేసుకోవచ్చని ఆమె ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాలమూరు అర్బన్ బ్యాంక్ కో ఆపరేటివ్ డైరెక్టర్‌గా పాలాది రామ్మోహన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్22 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ది పాలమూరు కో ఆపరేటివ్ అర్బన్ డైరెక్టర్ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా జడ్చర్లకు చెందిన పాలాది రామ్మోహన్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నిక పత్రాన్నిజిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ టైటాన్‌పాల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బ్యాంకు డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలు వినియోగించుకోవాని షేర్ హోల్డ ర్లకు ఆయన సూచించారు. కార్యక్రమంలోబ్యాంకుసభ్యులు, షేర్ హోల్డర్లు పాల్గొన్నారు.

## ఉత్సవ వాహనాల బహూకరణ

**బిజినేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆనందగిరి లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ ఉత్సవాల నిర్వహణకు తెనాలికి చెందిన శ్రీనివాసులు దాదాపు రెండు లక్షల రూపాయల విలువ చేసే అశ్వవాహనము, గరుడ వాహనం, శేషవాహనం స్వామివారికి బహూకరించారు. ఉత్సవ వాహనాల బహూకరణ దాతను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణాల మధ్య ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఔదార్యం.. విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**తెల్కపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుధాకర్‌గౌడ్ తన తండ్రి నాగయ్యగౌడ్ జ్ఞాపకార్థం మండలంలోని పెద్దూరు, వట్టిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలలో చదివే 300ల మంది విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేసినట్లు శనివారం తెలిపారు. పెద్దూరు గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు వట్టిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలతో పాటు అంగన్‌వాడి కేంద్రాలలోని చిన్నారులకు భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. అదే విధంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, దాత సుధాకర్‌గౌడ్‌కు కృజ్ఞతలు తెలిపారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్

**కొత్తకోట జూన్ 22 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా చేపట్టిన ఆదర్శ సురభిని శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ పి సుకేశిని విశ్వేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటి అభివృద్ధి కి మీ సహకారం ఉండాలని అభివృద్ధి మా వంతు సహకారం తప్పకుండ ఉంటుందని కలెక్టర్ తో అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, పి వినోద్ సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులు

**కొత్తకోట జూన్ 22 ప్రభాతవార్త :** కొత్తకోట కు చెందిన నివేదిత కాన్సెప్ట్ స్కూల్ వేసవి సెలవుల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన డ్యాన్స్ కరాటే పోటీల్లో పాల్గొని పథకాలు సాధించారు. రాష్ట్ర స్థాయిలో డ్యాన్స్‌లో టి. శ్రీహిత రెడ్డి (3వ) తృతీయ బహుమతి, సాయి మహి బాల (56) కూచిపూడిలో కళాకర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డు, హర్ష వర్ధన్(4వ), సహస్ర (2వ)లు ప్రసంస పత్రాలు సాధించగా రాష్ట్ర స్థాయి కరాటే వి.కె సాత్విక్ (5వ) కాంస్య పథకం, పూజ (3వ) ప్రశంస పత్రాలు సాధించారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ చంద్రయ్య, వైస్ ప్రిన్సిపాల్‌వీణ, కోఆర్డినేటర్‌స్వప్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మృతుడి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**అయిజ జూన్22 ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నంసింహులు సోదరుడు మాల మునిస్వామి శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న అలంపూర్ శాసన సభ్యులు విజయుడు శనివారం ఇంటికి వెళ్లి మాల స్వామి భౌతిక కాయానికి పూల మాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ విష్ణువర్దన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్(సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు) సంకపురం రాముడు, మెడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్, అయిజ మున్సిపాలిటి కౌన్సిలర్ తెలుగు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజి, చాకలి హుస్సేన్, నేష వెంకటేష్, అయిజ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా యం వీరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేవీరేష్, మాలముని స్వామి పత్రిక విలేకర్, చాకలి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యూ నూతన కార్యవర్గం ఎన్నిక

**గద్వాల ప్రతినిధి జూన్ 22 ప్రభాతవార్త:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో విజయవంతంగా పిడిఎస్‌యూ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించుకోవడం జరిగింది . పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడుగా హలీంపాషా, జిల్లా ఉపాధ్యఆక్షుడుగా బీమేష్ కార్యదర్శిగా శివకుమార్, సహాయ కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా అలీ జిల్లా కమిటీ నాయకులుగా శ్రావణి, పూజిత, వెన్నెల, మౌనిక ఏకగ్రీవంగా ఏనుకొన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని వెంటనే అమలు చెయ్యాలి, ప్రతి గ్రామానికి విద్యా ర్థులకు సౌకర్యంగా బస్సులు వెంటనే నడసాలన్నారు. ప్రతి మండలానికి 4 కేజీవీబీ చొప్పున ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమములో పివైఎల్ ఆంజనేయులు, పిడిఎస్యూ కాకతీయ యూనివర్సిటీ నాయకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీ

**కల్వకుర్తి, జూన్ 22 ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా కిషన్‌రెడ్డిని శనివారం నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మాజీ ఎంపీ రాములు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు.

**రాఘవేంద్రస్వామి దేవాలయంలో**

## ఎంపి డికె అరుణమ్మ దంపతుల పూజలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** హైదరాబాద్ సైనిక్‌పురిలోని ప్రముఖ రాఘవేంద్రస్వామి దేవాలయంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణమ్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. త్వరలో పార్లమెంట్‌లో ఎంపిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా శనివారం రాఘవేంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీశ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ ఆశీస్సులు... ఈ సందర్భంగా ఆలయంలో ఉడిపిలోని ప్రసిద్ధిగాంచిన పెజావర్ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీని కలిసి మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణమ్మ దంపతులు ఆశీస్సులు అందుకున్నారు. త్వరలో పార్లమెంట్‌లోమహబూబ్‌నగర్ ఎంపిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా స్వామిజీని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ముమ్ముందు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని విజయాలు కలుగుతా యంటూ ఆశీర్వదించిన స్వామీజీ రాఘవేంద్రస్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### గుజరాత్ ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి

**భూత్పూర్, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ ప్రాతినిత్యం వహించే గుజరాత్‌లోని రాజ్‌కోట్ పట్టణంలో నెలరోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాద బాధితుల్ని ఆదుకోవాలని కోరుతూ గడిచిన నెల రోజులుగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో పాల్గొనేందుకు భూత్పూర్‌కు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి అబుబాకర్ సిద్ధిఖీ నాలుగు రోజుల క్రితం గుజరాత్‌కు బయలుదేరి రాజ్‌కోట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నెల 25న గుజరాత్ బంద్‌కు పిలుపు ఇచ్చారు. బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.

## ఘనంగా వాసవీ మాత పల్లకిసేవ

- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు


వాసవీమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర, జూన్22 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధ మంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకపూజ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితరకార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుదేటిచంద్రయ్యలతోపాటుస్థానికఆర్యవైశ్యులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ


నవీన్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర, జూన్22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో శనివారం బిజెపి కార్యకర్త నవీన్‌కుమార్ కుటుంబాన్ని బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు.నవీన్‌కుమార్ తండ్రి కుమార్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు.దీంతో ఈ విషయం తెలుసుకొన్న కొండ ప్రశాంత్‌రెడ్డి ఆ గ్రామానికి వెళ్ళి నవీన్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు.ధైర్యం చెప్పారు.అలాగే ఆర్థిక సహాయాన్ని కూడ అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, రమేశ్,వెంకటేశ్, వెంకట్‌రాములు, కృష్ణయ్య, చందు, నవీన్,రాములు,భ్రహ్మ,కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు డైరెక్టర్‌గా కన్నయ్యశెట్టి ఎన్నిక



**దేవరకద్ర, జూన్22 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ది పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్‌గా దేవరకద్రకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కల్వ కన్నయ్యశెట్టి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్‌లో శనివారం 2024 ఏడాదికి గాను మహబూబ్‌నగర్ ది పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్లుగా దాదాపు 12 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అందులో దేవరకద్రకు చెందిన కల్వ కన్నయ్యశెట్టి కూడ ఉన్నారు. ఈ సందర్భంగా సంబందిత బ్యాంకు ఎన్నికల అధికారి డైరెక్టర్ నియామక పత్రాన్ని కల్వ కన్నయ్యశెట్టికి అంద జేశారు.ది పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్‌గా ఎన్నికైన కల్వ కన్నయ్యశెట్టిని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా కల్వ కన్నయ్యశెట్టి మాట్లాడుతూ తనపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు.

## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కిరణ్



**మక్తల్ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త:** కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ల రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మక్తల్ కమిటి 2వ మహాసభ ఎఆర్ఎం మిని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. యూనియన్ ఉపాధ్యక్షులు కొలిమి రాములు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్, వక్తలుగా ఏఐపీకెఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌లు పాల్గొని మాట్లాడుతూ దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన మగ్గిపోతున్నారని అన్నారు.భారతదేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని బడి కార్పోరేట్ దారులకు కట్టబెట్టి బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని కార్మికుల వేతనాలు రోజు రోజుకు దిగజారిపోతున్నాయని అన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంగన్న, రవి, బండారి బాలు,జి.కృష్ణయ్య,మహేశ్వరమ్మ,శంకరమ్మ, సుజాత, ఆకాష్, హన్మంతు, రామలింగం, వెంకటేష్, డి. నర్సింలు, బండారి మల్లేష్, మారుతి, మారెప్ప,జగ్గలిబాబు, జగ్గలి ఆంజనేయులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీతిమ్మప్ప స్వామి కళ్యాణం

**మల్దకల్ జూన్ 22 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీలక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం కనుల పండుగగా జరిగింది. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్యచంద్రారెడ్డి, ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు రమేశ్, దీరేంద్ర దాస్, రవి, నాగరాజు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణానికి చెందిన కండక్టర్ రామన్న దంపతులు శ్రీ స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. అలాగే దేవాలయానికి వచ్చిన భక్తులకు కండక్టర్ రామన్న అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్నదానం చేశారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రావు,చంద్రశేఖర్‌రెడ్డి,వీరారెడ్డి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గర్భిణీలకు శ్రీమంతం

**వనపర్తి ప్రతినిధి జూన్22 ప్రభాతవార్త:** అంగన్వాడి కేంద్రంలో శనివారం నాడు గర్భిని బాలింతలకు, జీరో ఆరు నెలల పిల్లలకు గర్భిణీలకు టీ.టీ ఇంజక్షన్ పిల్లలకు ఇంజక్షన్స్ ఇవ్వడం జరిగింది ఎన్,డి,డి ప్రోగ్రాం నిర్వహించారు. పోషకాహాకాల వాడే విధానం శుభ్రత గురించి చెప్పడం జరిగింది. రక్తయినత గురించి చెప్పడం జరిగింది. గంధీనగర్ అంగన్వాడి టీచర్ జ్యోతి ఏఎన్ఎం సుమిత్ర,ఆశా లక్ష్మి, సునీత చిట్టెమ్మ, వసంత శివమ్మ, గాంధీనగర్ అంగన్వాడి స్కూల్ లో శ్రీమంతం జరిగింది.

## మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం

- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు


స్వామి వారి కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

**దేవరకద్ర, జూన్ 22 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాలమధ్య అమ్మవారి మంగళ సూత్ర ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పార వశ్యంతో పులకించిపోయారు.భక్తులహరినామశ్చరణతో కళ్యాణమహో త్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు:** మన్యంకొండలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకుఅధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం

**మాట తప్పని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ.. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ : కాంగ్రెస్ నాయకులు**


స్వీట్లు పంచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్ టౌన్, జూన్22 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాను సారం మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యుకు మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలి పారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో రైతు రుణమాఫీ హామీని అమలు పరిచే విధంగా కార్యాచరణ ప్రారంభించారని తెలిపారు. ప్రధానంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేయడం హర్షణీయమని అన్నారు.రైతు రుణమాఫీకి 12.12. 2018 నుండి 09.12. 2023 మధ్య కాలంలో రుణం తీసుకున్న రైతులు అర్హులయ్యారని తెలి పారు. రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించనున్నదని కొనియాడారు. రుణ మాఫీని ఆగస్టు 15లోగా చెల్లింపుల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీనాయకులు, రైతు రుణమాఫీ అంశం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. సమావేశంలో నాయకులు బి. గణేష్‌కుమార్,కట్టసురేష్‌కుమార్‌గుప్త, ఎ.రవికుమార్,అబ్దుల్ రెహమాన్ ,గొల్లపల్లి నారాయణ, బోయవెంకటేష్, కున్సి నాగేందర్, పంచలింగాల నాగేష్, అసముద్దిన్, శేఖర్‌రెడ్డి, భీమేష్, నాయకులు పాల్గొన్నారు.

## రైతేరాజు అన్న నానుడిని నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మాగనూరు, జూన్ 22 ప్రభాతవార్త:** మాగనూరు మండల కేంద్రంలోని మాగనూరులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ ఇచ్చిన మాట నిలుపుకున్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో రైతుల రుణమాఫీ పథకంలో భాగంగా రైతులకు 2 లక్షల ఏకకాల రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు వాగ్దానాన్ని నెరవేర్చే కోణంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 2 లక్షల ఏకకాల రుణమాఫీ సుమారు (31 వేల కోట్లు)కి మంత్రివర్గం ఆమోదం తెలిపి నందుకు తెలంగాణ రైతుల పక్షాన, అందరి ఎమ్మెల్యేల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డికి మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వమని కొనియాడారు. ఇచ్చిన హామీలు ప్రతి ఒక్క పథకం అమలయ్యేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలు ఎల్లప్పుడూ దేశానికి వెన్నముకలా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చక్రపాణిరెడ్డి, ఉజ్జెల్లి కృష్ణయ్య, వాకిటి శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి, పెద్దింటి రాజు,గోవర్ధన్‌గౌడ్, బాల్‌దాస్, వేణుగోపాల్, మ్యాకలి రాజు, ఉజ్జెలిరాజు, సైగన్నోల మారెప్ప,బాలుగౌడ్, యువజన నాయకులు దండు ఆనంద్,గడ్డం నరేష్, బ్యాగరి మహేష్, టి. రమేష్, డి.మహేష్, పి.పర్శ రాము పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం



**మక్తల్ టౌన్, జూన్22 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటకి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తెలంగాణలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడంలో ప్రభుత్వం ఆంతర్యం ఏంటని తెలంగాణ రాష్ట్రఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగంప్రశ్నించారు. ఎక్సైజ్ శాఖపై ఉన్న ప్రేమ విద్యా శాఖపై ఎందుకులేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడే విధంగా ఉంది. ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించలేకపోయిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ విద్యార్థులకు, మేధావులకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యా వాలంటరీలను కూడా వెంటనే నియమించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు నిర్వహించి ఫలితాలు వచ్చేసరికి పూర్తిగా ఎక్కువ సమయం పడుతుంది. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు న్యాయం జరగాలంటే ఏకోపాధ్యాయ పాఠశాలలో బోధన కుంటుపడే విధంగా ఉందని వారన్నారు. రాష్ట్రంలో వెంటనే విద్యా వాలంటరీ వ్యవస్థను పునరుద్దరించి వారికి 25 వేల జీతం ఇచ్చి వారిని విధుల్లోకి తీసుకోవాలని రామలింగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి

### ఎన్నారై మర్యాద రుక్మారెడ్డి


గురుకులాలకు ఎంపికైన విద్యార్థులను సన్మానిస్తున్న కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి

**ఉప్పునుంతల, జూన్22 ప్రభాతవార్త:** తాను చదువుకొని ఉన్నత విద్యనభ్యసించి అమెరికాలో స్థిరపడిన ఉప్పునుంతల గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు మర్యాద రుక్మారెడ్డి తాను చదువుకున్న పాఠశాలకు తనవంతుగా సహాయ సహకారాలు అందించాలనే భావనతో ప్రస్తుతం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు 150 బ్యాగులను వితరణ చేశారు. శనివారం ఉప్పునుంతల కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవాస భారతీయుడు మర్యాద రుక్మారెడ్డి తనయుడు మర్యాద కృష్ణారెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయుడు మర్యాద రుక్మారెడ్డి మాట్లాడుతూ అమెరికాలో ఉద్యోగం చేస్తేతాను చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకుని పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేయాలనే లక్ష్యంతో ముందుకు రావడం గొప్ప విషయమని పలువురు అన్నారు. మండలంలో ఉన్న ఎన్నారైలు స్పందించి ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని, దీంతో విద్యార్థులు ఉత్సాహంతో ఉన్నత స్థితికి ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నారై మర్యాద రుక్మారెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఆయనను అభినందిస్తున్నారు. అదే


ఎన్నారై వితరణ చేసిన బ్యాగులను అందుకున్న బాలుర పాఠశాల విద్యార్థులు

విధంగా ఇటీవల గురుకుల పాఠశాల నుండి సీట్లు సాధించిన బాలికలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నారై మర్యాద రుక్మారెడ్డి తనయుడు మర్యాద కృష్ణారెడ్డి, ఆ పాఠశాల హెచ్ఎం కట్ట నరసింహారెడ్డి, శేఖర్ ముదిరాజ్, రాంచంద్రారెడ్డి, వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

**బాలుర పాఠశాలలో...** అదేవిధంగా మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో ప్రవాస భారతీయుడు మర్యాద రుక్మారెడ్డి వితరణ చేసిన స్కూల్ బ్యాగులను ఆయన తనయుడు మర్యాద కృష్ణారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయుడు మర్యాద రుక్మారెడ్డి తనయుడు మర్యాద కృష్ణారెడ్డితో పాటుబాలుర, బాలికల పాఠశాలల హెచ్ఎంలు లక్ష్మీ నారాయణ, కట్ట నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు బాలమణి, వెంకటేష్, గ్రామస్తులు పాతుకుల రాంచంద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా ఇటీవల గురుకులలో సీట్లు సాధించిన విద్యార్థుల వివరాలు, పాఠ శాలలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు అబాకస్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, చిల్డ్రన్ బ్యాంక్, గురుకుల, నవోదయ ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు, టిఎల్ఎంతో కృత్యాధార అర్థవంతమైన బోధన వివరాలను తెలియజేసి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ



**మక్తల్ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త:** మక్తల్ మండల ఆర్యవైశ్య సంఘం మాజీ కార్యదర్శి మేడిశెట్టి హరికృష్ణ కుమారుడు విశ్వలోచన్ పుట్టిన రోజు సందర్భంగా రేడియంట్ హైస్కూల్‌లో చిన్నారులతో కలిసి కేక్ కట్‌చేసి చాక్లెట్లు పంచారు. స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర జీవనోపాధి కోసం రోజు ఆలయం దగ్గర కూర్చునే బీద మహిళలకు చీరలు, పులిహోర ప్యాకోట్లు పంపిణీ చేశారు సాయంత్రం రాయచూర్ రోడ్డులో గల ఆనంద నిలయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేడియంట్ హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ బాల రాజ్‌రెడ్డి, మేడిశెట్టి జయలక్ష్మి,త్రివేణి, మహేశ్వరి, ప్రసన్న, జ్యోతి, హేమ, అభిజ్ఞ,వంశీఖ, శ్రావ్య, నిక్షిత్, ఆనంద నిలయం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాలిసెట్ ధృవపత్రాల పరిశీలన

- జిల్లా కో ఆర్డినేటర్ డా. ఎస్. విద్యారాణి




**బిజినేపల్లి, జూన్22 ప్రభాతవార్త:** తెలంగాణ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న కౌన్సి లింగ్‌లో భాగంగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు 23వ తేదీ నుండి 25వ తేదీవరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలో గల శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతుందని పాలిసెట్ జిల్లా కో ఆర్డినేటర్ పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిల్ డా. ఎస్ విద్యారాణి శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఈ కేంద్రాన్ని ఎంచుకున్న విద్యార్థులు తమ విద్యార్హతలు గల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు రెండు సెట్లు జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యా ర్థులు పాలిసెట్ ర్యాంకు కార్డు,పాలిసెట్‌హాల్ టికెట్,ఆధార్‌కార్డు, పదవ తరగతి లేదా సమాన విద్యార్హత క్వాలిఫయింగ్ సర్టిఫికెట్, నాల్గవ తరగతి నుండి పదవ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్స్,టిసి,కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం, ఇడబ్ల్యుఎస్ సర్టిఫికెట్‌లనుతీసుకుని స్లాట్ బుకింగ్‌లో ఇచ్చిన సమయం ప్రకారం పాలిసెట్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక


రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మక్తల్ టౌన్, జూన్22 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి స్పీడ్ సైక్లింగ్ పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 12 నుండి 15 ఏళ్లలోపు బాలురు పాల్గొని తమ అసమాన ప్రతిభను కనబరచడం ద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని డివైఎస్ఓ వెంకటేష్‌శెట్టి తెలిపారు. పట్టణంలోని మిని స్టేడియం నుండి కొత్త గార్లపల్లి రోడ్డు వరకు నిర్వహించిన స్పీడ్ సైక్లింగ్ పోటీల్లో మొత్తం 50 మంది బాలుర పాల్గొనగా, 15 ఏళ్లలోపు బాలుర విభాగంలో చక్రి, ఆదికేశవరెడ్డి, కె. విష్ణు, బి. వెంకటేష్, 12 ఏళ్లలోపు బాలుర విభాగంలో భానుప్రసాద్, హిమాన్స్, ఆకాష్,శివమణిలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.వీరు జులై 3,4 తేదీల లో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచిన వారు సైక్లింగ్ అకాడమిలో ప్రవేశం పొందుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలురకు మెడల్స్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈటీ బి. గోపాలం, పీఈటీలు అమ్రేష్, రమేష్, మందుల నరెందర్ పాల్గొన్నారు.

## నల్లగుట్టతండాలో తీవ్ర మంచినీటి ఎద్దడి


నల్లగుట్టతండాలో మున్సిపాలిటీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

**భూత్పూర్, జూన్ 22,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణంలోని ఒకటవ వార్డు నల్లగుట్టతండా,డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయం లో గత కొన్ని నెలలుగా తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడినట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ నుంచి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నప్పటికి సరిపడక కాలనీవాసులు,తండా వాసులు నానా తంటాలు పడుతున్నారని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా మున్సిపాలిటీ పాడైన బోరుబావుల్ని బాగు చేయించి తమకు అనునిత్యం మంచినీటి సరఫరా చేయాలని తండావాసులు, కాలనీ వాసులు కోరుతున్నారు.

## డబల్ బెడ్రూమ్స్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్


డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

**కొత్తకోట జూన్22 ప్రభాతవార్త:** డబల్ బెడ్రూమ్స్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మదనాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ కాలనిని సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్స్ ఇచ్చినప్పుడే, పేదల నుండి ఒక్కొక్కరు 75 వేల రూపాయలు తీసుకుని ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. డబ్బులు తీసుకున్న వారి నుండి లబ్ధిదారులకు డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లమీద మురికి నిరు నిల్వ ఉండడం ద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ఎమ్మెల్యే అధికారులు స్పందించి డ్రైనేజీలు, త్రాగడానికి మంచినీరు, సిసి రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం రాజు, మండల కార్యదర్శి వెంకట్ రాములు, నాయకులు వెంకటేష్, చెన్నయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఏరువాక పౌర్ణమి వేడుకలు

**దేవరకద్ర, జూన్ 22 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం ఏరువాక పౌర్ణమి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది దేవరకద్రలో ఏరువాక పౌర్ణమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఏడాది కూడ ఏరువాక పౌర్ణమి పర్వదిన వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక పోచమ్మగుడివద్ద ఏరువాక తాడును తెంపడానికి చాలామంది రైతులు పోటీపడ్డారు.ఈ కార్యక్రమాన్ని పట్టణప్రజలతో కలసి ఎద్దులబండికి కొండ ప్రశాంత్‌రెడ్డిపూజలు చేసి ప్రారంభించారు.వేడుకల సందర్భంగా ఎద్దుల బండ్లను, ఎద్దులను శోభాయమానంగా అలంకరించారు.ఎద్దులబండ్ల ఊరేగింపును ఆనందోత్సాల మధ్య రైతులు నిర్వహించారు.వేడుకల సందర్భంగా ఏరువాకతాడు తెంపిన ఉమ్మిగారి కృష్ణయ్యకు 10 తొలాల వెండి కడియాన్ని బహుమతిగా కొండ ప్రశాంత్‌రెడ్డి అందజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో దాదాపు 12మంది ఎద్దులబండ్ల రైతులకు ఒక్కొక్కరికి 2తొ లాల వెండి బ్రాస్‌లెట్‌లను బహుమతిగా కొండ ప్రశాంత్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు.రైతులు,పట్టణ పెద్దలు,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.దీంతో స్థానిక పోచమ్మగుడి ప్రాంతం పట్టణప్రజలతో కిటకిటలాడింది.అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో కూడ ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఏరువాక తాడును తెంపడానికి చాలామంది రైతులు పోటీపడ్డారు.